# 38

# యెహోవా ఏలుచున్నాడు

## (యెషయా 41)

దీనికి ముందటి అధ్యాయంలో ఆయన అనుగ్రహించు ఓదార్పు మరియు అభయము గూర్చి చెప్పిన తరువాత, ఆయన వారికి సమస్తమును సమకూర్చగల సార్వభౌముడైన దేవుడై యున్నాడని ఇశ్రాయేలు గుర్తించవలెనని దేవుడు పిలుపునిచ్చుచున్నాడు (1–20 వచనాలు). ఆయనే లోకమును ఏలుచున్నవాడై యున్నాడు. “మొదటి వాడును, కడవరివారితోను ఉండువాడునై యున్నాడు.” ఆయన శక్తితో పోల్చినట్టయితే ఇతర దేశముల విగ్రహములు నిరర్థకమైనవే (21–24 వచనాలు). దేవుడు మాత్రమే భవిష్యత్తును ముందుగా తెలియజెప్పగలడు (25–29 వచనాలు). “పరిపాలకుల మీదికి” “ఉత్తరమునుండి ఒకడు” వచ్చునని ఆయన ముందుగానే చెప్పాడు.

### యెహోవా లోకము ఏలుచున్నాడు (41:1–4)

ద్వీపములారా, నాయెదుట మౌనముగా నుండుడి
జనములారా, నూతనబలము పొందుడి.
వారు నా సన్నిధికి వచ్చి మాటలాడవలెను
వ్యాజ్యెము తీర్చుకొనుటకు మనము కూడుకొందము రండి.
తన ప్రవర్తన అంతటిలో నీతిని జరిగించువానిని తూర్పు
నుండి రేపి పిలిచినవాడెవడు?
ఆయన అతనికి జనములను అప్పగించుచున్నాడు
రాజులను లోపరచుచున్నాడు
ధూళివలె వారిని అతని ఖడ్గమునకు అప్పగించుచున్నాడు
ఎగిరిపోవు పొట్టువలె అతని వింటికి వారిని అప్పగించుచున్నాడు
అతడు వారిని తరుముచున్నాడు
తాను ఇంతకుముందు వెళ్లనత్రోవనే సురక్షితముగ దాటిపోవుచున్నాడు.
ఎవడు దీని నాలోచించి జరిగించెను?
ఆదినుండి మానవ వంశములను పిలిచినవాడనైన యెహోవానగు నేనే
నేను మొదటివాడను కడవరివారితోను ఉండువాడను.

వ్యాజ్యెము తీర్చుకొనుటకు ప్రజలందరు ఆయన యొద్దకు రావలెనని దేవుడు పిలుపునిచ్చాడు (1 వచనం). దీనిని ఒక తీర్పు సన్నివేశముగా ఎంచవచ్చును – యెషయా 41–45 అధ్యాయాలలో అగుపించు అనేక తీర్పు సన్నివేశములలో ఒకటని ఎంచవచ్చును.[1] John N. Oswalt యిలా చెప్పుచున్నాడు, “దేవుడు ఆయనే, న్యాయాధిపతి ఆయనే న్యాయధిపతుల మండలి; న్యాయస్థానమందలి బంట్రౌతు ఆయనే, న్యాయ స్థాపనములో అభియోగము నడుపువాడు ఆయనే. ఆయనే న్యాయసభను సమావేశపరచి, వ్యాజ్యెమును సిద్ధంచేసి, తుది తీర్పును ప్రకటిస్తాడు.”[2]

2 మరియు 3 వచనములు "తూర్పు నుండి వచ్చు" ఒక అనామక విజేతను పరిచయము చేయుచున్నవి. ఇది పారసీక దేశ రాజైన కోరెషును సూచించుచున్నదని మనము ఈ గ్రంథంలో అటుతరువాత నేర్చుకొందుము (44:29; 45:1).

దేవుడు ఇక్కడ వర్ణించబడిన ఆ గొప్ప విధుల కార్యము గూర్చి "ఆలోచించాడు" మరియు దానిని "జరిగించాడు" అని చెప్పుచున్నది (4 వచనం). "... (చేసినవాడను) నేనే" అని చెప్పుట దేవుడు మాత్రమే స్వాధికారముతో తనదని చెప్పగల ఒక గౌరవమై యున్నది. ఇదే విధంగా, "అబ్రాహాము పుట్టక మునుపే, నేను ఉన్నానని, మీతో నిశ్చయము చెప్పుచున్నాను" అని యేసు ధ్రువీకరించినప్పుడు, ఆయనే దైవమని స్వాధికారముతో ప్రకటించాడు (యోహాను 8:58). దేవుడు "మొదటివాడును, కడవరివారితో ఉండువాడనైయున్నాడు." ఇది "అల్ఫాయు ఓమెగయు నేనే. వర్తమాన భూత భవిష్యత్కాలములలో ఉండువాడను నేనే అని సర్వాధికారియు, దేవుడునగు **ప్రభువు** సెలవిచ్చుచున్నాడు" అని దేవుని గూర్చి ప్రకటన 1:8లో ఇవ్వబడిన వర్ణనకు తత్సమమైనదైయున్నది (21:6; 22:13 చూడుము).

## దేవుడే నీ ఆధారము (41:5-16)

ద్వీపములు చూచి దిగులుపడుచున్నవి భూదిగంతములు వణకుచున్నవి
జనులు వచ్చి చేరుచున్నారు
వారు ఒకనినొకడు సహాయము చేసికొందురు
ధైర్యము వహించుమని యొకనితో ఒకడు చెప్పుకొందురు.
అతుకుటనుగూర్చి
–అది బాగుగా ఉన్నదని చెప్పి శిల్పి కంసాలిని ప్రోత్సాహపరచును
సుత్తెతో నునుపుచేయువాడు దాగలి మీద కొట్టు వానిని ప్రోత్సాహపరచును
విగ్రహము కదలకుండ పనివాడు మేకులతో దాని బిగించును.
నా సేవకుడవైన ఇశ్రాయేలూ, నేనేర్పరచుకొనిన యాకోబూ,
నా స్నేహితుడైన అబ్రాహాము సంతానమా,
భూదిగంతములనుండి నేను పట్టుకొని దాని కొనలనుండి పిలుచుకొనినవాడా,
నీవు నా దాసుడవనియు నేను నిన్ను ఉపేక్షింపక యేర్పరచుకొంటిననియు
నేను నీతో చెప్పియున్నాను నీకు తోడైయున్నాను

విగ్రహములను తయారుచేయుటలో గల మూర్ఖత్వము గూర్చి 5 నుండి 7 వచనములలో నొక్కిచెప్పబడియున్నది. దీని గూర్చి జనాంగములు ఒకరినొకరు ప్రోత్సాహించుకొనుచు వ్యర్థులయ్యారు. విగ్రహముల ఉనికి వారిని రూపొందించుచుండిన సామాన్య పనివారిపై ఆధారపడియుండినది.

దీనికి తారతమ్యముగా, "కాని నా సేవకుడవైన ఇశ్రాయేలూ" అని పిలుచుచు, దేవుడు తన ప్రజలను సంబోధించుచున్నాడు (8ఎ వచనం). ఈ గ్రంథంలోని మిగతా అధ్యాయాల్లో ప్రధానముగా అగుపించు ఒక చర్చనీయాంశము మనకు పరిచయము చేయబడుట, ఇదే మొదటిసారి. "దాసుడు" అను పదము 41-48 అధ్యాయాల్లో 13సార్లు కనబడును; వీటిలో ఏడు "ఏర్పరచుకొనిన"[3] అను పదమునకు సమాంతరముగా ఉన్నవి. ఈ అధ్యాయములలో దాసుని గుర్తింపు ఆయా సందర్భములనుబట్టి ధ్రువీకరింపబడవలెను. ఇక్కడ, ఆ దాసుడు "ఇశ్రాయేలు" అని సవివరంగా తెలుపబడియున్నది.

“నా స్నేహితుడైన అబ్రాహాము సంతానము” అని యూదా సహితము సూచింపబడుచున్నది (8బి వచనం). అబ్రాహాము దేవుని స్నేహితుడని లేఖనములలో పిలువబడుట మూడింట ఇది రెండవసారి.[4] “స్నేహితుడు” అనుమాటకు అక్షరార్థము, “నా ప్రియాతి ప్రియమైనవాడు” (*aheb*). ఇశ్రాయేలు జనాంగము యొక్క పితామహుని గూర్చిన ప్రస్తాపనలు ప్రవక్తల గ్రంథములలో అరుదుగా అగుపించును.[5]

“నేనేర్పరచుకొనిన” (8 వచనం) అను పదము ఇశ్రాయేలు సంతానము హెచ్చింపబడిన స్థానము గూర్చి చెప్పుచున్నది. “ఇశ్రాయేలు దేవునికి ‘యిష్ట జనము’ అయియున్నదని యుక్తముగా చెప్పుచున్నాడు (8–10 వచనాలు). అయితే వారు దేవుని ‘యిష్ట జనము’ అయియున్నారని వారు అనుకొనుట వలన అవకతవకలు ఏర్పడినవి.”[6]

భయపడకుము నేను నీ దేవుడనై యున్నాను
దిగులుపడకుము నేను నిన్ను బలపరతును
నీకు సహాయము చేయువాడను నేనే
నీతియను నా దక్షిణహస్తముతో నిన్ను ఆదుకొందును.
నీమీద కోపపడినవారందరు సిగ్గుపడి విస్మయ మొందెదరు
నీతో వాదించువారు మాయమై నశించిపోవుదురు
నీతో కలహించువారిని నీవు వెదకుదువు గాని వారిని కనుగొనలేకపోవుదువు
నీతో యుద్ధము చేయువారు మాయమై పోవుదురు
    అభావులగుదురు.
నీ దేవుడనైన యెహోవానగు నేను–భయపడకుము
    నేను నీకు సహాయము చేసెదనని చెప్పుచు
నీ కుడిచేతిని పట్టుకొనుచున్నాను.
పురుగువంటి యాకోబూ, స్వల్పజనమగు ఇశ్రాయేలూ, భయపడకుడి
నేను నీకు సహాయము చేయుచున్నాను
అని యెహోవా సెలవిచ్చుచున్నాడు
నీ విమోచకుడు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడే.
కక్కులు పెట్టబడి పదునుగల క్రొత్తదైన నురిపిడి
    మ్రానుగా నిన్ను నియమించియున్నాను
నీవు పర్వతములను నూర్చుదువు వాటిని పొడి చేయుదువు
కొండలను పొట్టువలె చేయుదువు
నీవు వాటిని గాలించగా గాలి వాటిని కొని పోవును
సుడిగాలి వాటిని చెదరగొట్టును.
నీవు యెహోవానుబట్టి సంతోషించుదువు
ఇశ్రాయేలు పరిశుద్ధదేవునిబట్టి అతిశయపడుదువు.

“భయపడకుము” (10 వచనం) – ఈ మాటకు “భయటపడుట ఆపుజేయుము!” అక్షరార్థమై యున్నది. దేవుని సందేశము ఈ ప్రజలు దేవునియందు నమ్మకముంచుటకు సరైన హేతువుని తెలిపినది: “నేను నీ దేవుడనై యున్నాను.” నొక్కి చెప్పబడిన సర్వనామము “నేను” ఈ వాక్య భాగములో (ఆంగ్లములో) పెద్దదిగా అగుపించును. ప్రజలు దేవుని బలముపై ఆధారపడవలసినవారై యుండిరి. “వారి ఆగ్రహము మనపైని రగులుకొనినప్పుడు, యెహోవా మనకు తోడైయుండనియెడల, వారు మనలను ప్రాణముతోనే మ్రింగివేసియుందురు”

(కీర్తనలు 124:2, 3). ప్రతి క్రైస్తవుడు కలిగియున్నది కూడ ఈ (క్రింది) నమ్మకమే:

> "ఇట్లుండగా ఏమందుము? దేవుడు మనపక్షముననుండగా మనకు విరోధియెవడు? తన సొంతకుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు?" (రోమీయులకు 8:31, 32).

ఇశ్రాయేలుకు విరోధముగా యుద్ధములు చేసిన దేశములు నిశ్చయంగా నశించునని 11–13 వచనములు ఘోషించుచున్నవి. ఆ దేశములు "సిగ్గుపడి విస్మయమొంది ... నశించిపోవును" (11 వచనం) అని "మాయమైపోయి అభావులగుదురు" (12 వచనం). "నీ దేవుడనైన యెహోవానగు నేను, ... నీ కుడిచేతిని పట్టుకొనుచున్నాను" అని చెప్పుచూ దేవుడు యూదాకు తన కాపుదలను వాగ్దానము చేశాడు (13 వచనం). ఈ వచనములోని "నేను" నొక్కిచెప్పబడుచున్నది. దేవుడు తప్ప వారికి విజయమునిచ్చువారు మరెవరునూ లేరు.

"పురుగువంటి యాకోబూ, స్వల్పజనమగు ఇశ్రాయేలూ, భయపడకుడి. నేను నీకు సహాయము చేయుచున్నాను" అని యెహోవా సెలవిచ్చుచున్నాడు (14 వచనం). "పురుగు" అను పదము అదేదో అసహ్యించుకొనాల్సిన అంశమని అర్థంచేసికొనవద్దు. కానీ "నిరాశాపూరితులై కార్యభారము నిమిత్తము నిమఘ్నస్థాయికి చెందినవారు" అని అర్థంచేసికొనవచ్చును.[7] ఈ రూపకాలంకారము బలహీనతను సూచించుచున్నదే, కానీ నిష్ప్రయోజనత్వము కాదు.[8]

ఏదిఏమైనా, ప్రజలు వారి బలహీనతలో భయపడాల్సిన పనిలేదు. "నీ విమోచకుడు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడే" అని చెప్పుచు దేవుడు వారికి అభయమిచ్చాడు. "విమోచకుడు" (హెబ్రీ భాషలోని మూల పదము *ga'al*) ఈ గ్రంథంలో గల 13సార్లలో మొదటిసారి అగుపించుచున్నది. "విమోచకుడు" అను పదము విడిపింపబడుచున్న వానితోగల సన్నిహిత సంబంధమును తెలుపుచున్నది. మానవాళి మాటల్లో చెప్పుకొంటే, అవసరములో ఉన్నప్పుడు అమ్ముకొనబడిన ఒక పొలమును విడిపించిన "సమీప బంధువు" అయియున్నది (లేవీయకాండము 25:25, 26) లేక పేదరికములో తనను తాను అమ్ముకొనిన ఒక ఇశ్రాయేలీయుని విడిపించినవాడై యున్నది (లేవీయకాండము 25:48, 49). ఇదే పదము పొరపాటున చంపినవానిపట్ల పగతీర్చుకొను వాని విషయములో ఉపయోగింపబడినది (సంఖ్యాకాండము 35:12). పేదల విషయంలో "*go'el* – విమోచకుడు"నకు సుపరచితమును ఉత్తమమునైన ఉదాహరణము రూతు గ్రంథంలో ఉన్నది (4:1–6). దేవునికి ఇశ్రాయేలుతో ఉండిన సంబంధము రక్త సంబంధము కాదు, కానీ అది నిబంధన అనుబంధమై యుండినది. అది సమీప బంధుత్వమంత బలమైనదై యుండినది.

15 మరియు 16వ వచనములలో గల భాష అలంకారికమైనది. ఇశ్రాయేలుకున్న బలము మరియు శక్తిబట్టి కాదు, కానీ వారు "దేవుడైన యెహోవా"ను బట్టి, "ఇశ్రాయేలు పరిశుద్ధ దేవునిబట్టి" – ఏ దేశమైనను ఇశ్రాయేలుకు విరోధముగా నిలువజాలదను వాస్తవమును ఈ ప్రకటనలు చాటిచెప్పుచున్నవి.

## దేవుడు సమకూర్చును (41:17-20)

ఇశ్రాయేలుకు దేవుడనుగ్రహించు సమృద్ధియైన సమకూర్పును తరువాతి విభాగము తెలియజేయుచున్నది. ప్రజలు వారి అవసరములను వారికై వారు సమకూర్చుకొనలేకపోయారు, కానీ దేవుడు వారికి సమకూర్చాడు మరియు సమకూర్చును.

దీనదరిద్రులు నీళ్లు వెదకుచున్నారు, నీళ్లు దొరకక
వారి నాలుక దప్పిచేత ఎండిపోవుచున్నది,
యెహోవా అను నేను వారికి ఉత్తరమిచ్చెదను
ఇశ్రాయేలు దేవుడనైన నేను వారిని విడనాడను.
జనులు చూచి యెహోవా హస్తము ఈ కార్యము చేసెననియు
ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు దీని కలుగజేసెననియు
తెలిసికొని మనస్కరించి స్పష్టముగా గ్రహించునట్లు
చెట్లులేని మెట్టలమీద నేను నదులను పారజేసెదను
లోయలమధ్యను ఊటలను ఉబుకజేసెదను
అరణ్యమును నీటిమడుగుగాను
ఎండిన నేలను నీటిబుగ్గలుగాను చేసెదను.
నేను అరణ్యములో దేవదారు వృక్షమును తుమ్మ
చెట్లను గొంజిచెట్లను తైలవృక్షమును నాటించెదను
అడవిలో తమాలవృక్షములను సరళవృక్షములను నేరెడి
వృక్షములను నాటెదను.

నిర్జలమైన ప్రదేశములో నీళ్లు సమకూర్చబడుట (17-19 వచనాలు). దేవుడు తన ప్రజల యెడల కలిగియున్న చింతకు ఒక చక్కని అలంకారమైయున్నది. నీళ్లు సమృద్ధిగా ఉన్నచోట చెట్లు సమృద్ధిగా ఎదుగుట సాధ్యమగును. తన ప్రజలు "చూచి తెలిసికొనవలెననియు, మనస్కరించి స్పష్టముగా గ్రహించవలెననియు" దేవుడు కోరుచున్నాడు (20 వచనం). వారికి సమస్తమును సమకూర్చినది ఆయనే. వారు అందమైన చెట్లను చూచినప్పుడు, వాటిని "సృజించినది" "ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడే" అని వారు తెలిసికొనవలెనని ఆయన ఆశించాడు.

## భవిష్యత్తును తెలియజెప్పవలెనని విగ్రహములకు దేవుడిచ్చిన సవాలు (41:21-24)

-వ్యాజ్యెమాడుడని యెహోవా అనుచున్నాడు
మీ రుజువు చూపించుడని యాకోబురాజు చెప్పుచున్నాడు.
జరుగబోవువాటిని విశదపరచి మాయెదుట తెలియజెప్పుడి
పూర్వమైనవాటిని విశదపరచుడి
మేమాలోచించి వాటి ఫలమును తెలిసికొనునట్లు
వాటిని మాకు తెలియజెప్పుడి
లేనియెడల రాగలవాటిని మాకు తెలియచెప్పుడి.
ఇకమీదట రాబోవు సంగతులను తెలియచెప్పుడి
అప్పుడు మీరు దేవతలని మేము ఒప్పుకొందుము
మేము ఒకరినొకరము సాటిచేసికొని కనుగొనునట్లు
మేలైనను కీడైనను చేయుడి.

మీరు మాయాసంతానము మీ కార్యము శూన్యము
మిమ్మును కోరుకొనువారు హేయులు.

"వ్యాజ్యెమాడుడి ... మీరు రుజువు చూపించుడి" అనుచు దేవుడు ఆహ్వానించుచున్నాడు (21 వచనం). చారిత్రాత్మక ప్రక్రియలను వివరింపవలెనని లేక భవిష్యత్తును ముందుగానే తెలియజెప్పవలెనని ఆయన విగ్రహములతో చెప్పాడు అని ఏదో ఒకటి చేయవలెనని ఆయన వాటికి సవాలు చేశాడు. అయితే అవి ఏమియు చేయజాలవని ఆయనకు తెలియని విషయమేమీ కాదు! జరుగబోవు వాటిని దేవుడు మాత్రమే ఖచ్చితంగా బయలుపర్చగలడు.

విగ్రహములపై ఆధారపడువారికి దేవుడు పరీక్షను పెట్టి ఒక వ్యాజ్యెమును ప్రతిపాదించాడు: "జరుగబోవువాటిని విశదపరచి మాయెదుట తెలియజెప్పుడి; పూర్వమైనవాటిని విశదపరచుడి, మేమాలోచించి వాటి ఫలమును తెలిసికొనునట్లు వాటిని మాకు తెలియజెప్పుడి" (22 వచనం). విగ్రహములు జరుగబోవు ఏదో ఒక విషయమును తెలియజెప్పిన యెడల (అవి తెలియజెప్పలేవు), అప్పుడు ప్రజలు "మీరు దేవతలని ఒప్పుకొందురు" అని ఆయన చెప్పాడు (23 వచనం). అవి "మేలైనను కీడైనను" చేయవచ్చునని ఆయన వాటికి స్వేచ్ఛనిచ్చుచు విగ్రహములు "శక్తిహీనమైనవి" మరియు అవి "శూన్యమైనవి" (24 వచనం). "మిమ్మును కోరుకొనువారు హేయులు" అని ఆయన వాటికి సెలవిచ్చాడు. దేవునికి విగ్రహారాధన ఎల్లప్పుడు హేయమైనదై ఉండినది. దేవుని ప్రజలకు మోషే ఈ విధంగా ఉపదేశించుచున్నాడు,

> వారి దేవతల ప్రతిమలను మీరు అగ్నిచేత కాల్చివేయవలెను; వాటి మీదనున్న వెండి బంగారములను అపేక్షింపకూడదు. నీవు దానివలన చిక్కుబడుదువేమో గనుక దానిని తీసికొనకూడదు. ఏలయనగా అది నీ దేవుడైన యెహోవాకు హేయము (ద్వితీయోపదేశకాండము 7:25).
>
> – యెహోవాకు హేయముగా శిల్పిచేతులతో మలిచిన విగ్రహమునేగాని పోతవిగ్రహమునే గాని చేసి చాటున నుంచువాడు శాపగ్రస్తుడు (ద్వితీయోపదేశకాండము 27:15ఎ).

## భవిష్యత్తును తెలియజెప్పగలవాడు దేవుడు మాత్రమే (41:25-29)

ఉత్తరదిక్కునుండి నేనొకని రేపుచున్నాను
నా నామమున ప్రార్థించువాడొకడు సూర్యోదయ
    దిక్కునుండి వచ్చుచున్నాడు
ఒకడు బురద త్రొక్కునట్లు కుమ్మరి మన్ను త్రొక్కునట్లు
అతడు సైన్యాధిపతులను నలగద్రొక్కును.
మేము ఒప్పుకొనునట్లు జరిగినదానిని ఆదినుండియు తెలియజెప్పినవాడెవడు?
ఆ వాదము న్యాయమని మేము అనునట్లు పూర్వ
    కాలమున దానిని తెలియజెప్పినవాడెవడు?
దాని తెలియజెప్పువాడెవడును లేడు వినుపించు వాడెవడును లేడు
మీ మాటలు వినువాడెవడును లేడు.
ఆలకించుడి, అవియే అని మొదట సీయోనుతో చెప్పిన వాడను నేనే
యెరూషలేమునకు వర్తమానము ప్రకటింపు నొకని నేనే పంపితిని.

నేను చూడగా ఎవడును లేకపోయెను
నేను వారిని ప్రశ్నవేయగా ప్రత్యుత్తరమియ్యగల
ఆలోచనకర్త యెవడును లేకపోయెను.
వారందరు మాయాస్వరూపులు
వారి క్రియలు మాయ వారి పోతవిగ్రహములు శూన్యములు
అవి వట్టిగాలియై యున్నవి.

"ఉత్తరదిక్కునుండి నేనొకని రేపుచున్నాను"[9] అని దేవుడు యెషయా ద్వారా తెలియజెప్పుచున్నాడు (25 వచనం). "ఉత్తర దిక్కునుండి వచ్చువాడు" మాదీయులకును పారసీకులకును రాజైన కోరెషు అని 44:28లోను 45:1లోను గుర్తింపబడియున్నాడు. "నా నామమున ప్రార్థించువాడు" అను ప్రకటన కోరెషు దేశబహిష్కృతులై చెరగా పట్టబడియున్న ఇశ్రాయేలీయులు యెరూషలేమునకు తిరిగి వెళ్లునట్లు వారిని అనుమతించుచు శాసనమును జారీ చేయుచుండగా దేవుని నామమును ఉచ్చరించునని సూచించవచ్చును (ఎజ్రా 1:2-4). వారు అతనిని ఎదిరించలేనంతటి బలముతో అతడు "సైన్యాధిపతులపై" వచ్చునని యెషయా ప్రవచించాడు.

ఒకేఒక నిజమైన దేవుడు మాత్రమే సంభవింపబోవు సంఘటనలను ముందుగా చెప్పగలడు (26, 27 వచనాలు). విగ్రహములుగాని వాటి పూజారులుగాని ఎటువంటి ప్రశ్నలకైనను సమాధానమియ్యలేకపోయారు (28 వచనం)

అన్యదేవతలను వర్ణించుటకు యెషయా నాలుగు మాటలను ఉపయోగించాడు: "వాటి క్రియలు మాయ," "శూన్యములు" మరియు "వట్టి గాలి" (29 వచనం). "అవన్నియు" అనునది హెబ్రీ వాక్యభాగములో ఉద్ఘాటించి చెప్పబడుచున్న స్థాయిలో ఉన్నది.[10] ఈ ప్రకటనలు విగ్రహముల నిరర్థకత గూర్చిన సత్యమును విశదీకరించుచు, ఆ సత్యమును మనస్సులోనికి ఒక స్తుతి యొక్క పిడిగుద్దుల వలె బలముగా చొప్పించుచున్నవి.[11]

---

సూచనలు

[1]యెషయా 41:1-29; 43:8-13; 44:6-20; 45:20-36 చూడుము. అత్యధిక వ్యాఖ్యానకర్తలు 42:18-25ను దేవుడు ఇశ్రాయేలును గద్దించుచుండిన ఒక న్యాయస్థాన సన్నివేశముగా ఎంచుదురు. [2]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 40-66*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1998), 79. [3]యెషయా 41:8, 9; 42:1, 19; 43:10; 44:1, 2, 21, 26; 45:4; 48:20. [4]2 దినవృత్తాంతములు 20:7 చూడుము; యాకోబు 2:23. [5]అబ్రహాము పేరు ప్రవక్తల గ్రంథములలో 7సార్లు కనబడును; వీటిలో 4సార్లు యెషయా గ్రంథంలో కనబడును: 29:22; 41:8; 51:2; 63:16. [6]Jim McGuiggan, *The Book of Isaiah,* Looking Into The Bible Series (Lubbock, Tex.: Montex Publishing Co., 1985), 208. "Elect" means "chosen." [7]Motyer, 313. [8]Clyde M. Woods, *People's Old Testament Notes: Isaiah* (Henderson, Tenn.: Woods Publications, 2002), 178. [9]2వ వచనంలో, తూర్పు దిక్కు నుండి వచ్చి దాడిచేయువానిని యెషయా వర్ణించాడు, కానీ దాడి చేయువాడు ఉత్తర దిక్కునుండి వచ్చునని 25ఎ లో చెప్పుచున్నాడు. వాస్తవానికి వచ్చువాడు ఈశాన్యము నుండి వచ్చును. బబులోనుకు ఈశాన్యమున గల పారసీక దేశ రాజైన కోరెషును యెషయా సూచించుచుండెనని మనము అనుకొందుము. [10]హెబ్రీ భాషలో మాటల మామూలు క్రమము, క్రియ-కర్త-పరివర్తన పదము అయియున్నది; కానీ ఇటువంటి సందర్భములలో దానిని నొక్కి చెప్పుటకు కర్త లేక పరివర్తనముచేయు పదము క్రియకు ముందు ఉంచబడును.

[11]Oswalt, 105.

### ❖❖❖ ఏర్పరచుకొన్నవారి గూర్చిన చింత ❖❖❖
### (41వ అధ్యాయం)

దేవుడు యాకోబును ఏర్పరచుకొన్నాడని యెషయా ఘోషించాడు; యాకోబు ఆయనకు ప్రత్యేకమైన దాసుడై ఉండునట్లు దేవుడు యాకోబును లోకమందలి సమస్త జనాంగములలో నుండి ప్రత్యేకించుకొన్నాడు. అందుకే ఆయన, "నా సేవకుడవైన ఇశ్రాయేలూ, నేనేర్పరచుకొనిన యాకోబూ, నా స్నేహితుడైన అబ్రాహాము సంతానమా, భూదిగంతములనుండి నేను పట్టుకొని దాని కొనల నుండి పిలుచుకొనినవాడా, నీవు నా దాసుడవనియు, నేను నిన్ను ఉపేక్షింపక యేర్పరచుకొంటిననియు, నేను నీతో చెప్పియున్నాను నీకు తోడైయున్నాను" అని చెప్పాడు (8-9 వచనాలు).

దేవుడు ఈ దేశమును ఏర్పరచుకొనినప్పుడు, దానికి తన పేరుపెట్టుట ద్వారా ఆయన దానిని గౌరవించుట కంటే ఎక్కువే చేశాడు. దేవుడు ఎవరినైతే ఏర్పరచుకొంటాడో, వారి యెడల తగు శ్రద్ధ వహించుచు వారిని కనిపెట్టి కాపాడుచుండును. అతిముఖ్యమైన ఈ పాఠము క్రొత్త నిబంధన సంబంధితమైన ముందుగా నిర్ణయింపబడుట యను భావమునకు నేపథ్యమును సమకూర్చుచున్నది. దేవుడు ఒక ప్రజను తన సొంతవారిగా చేసికొన్నప్పుడు, ఆయన వారిని పోషించుచు, రక్షించుచు, వారి ప్రతి అవసరమును తీర్చు బాధ్యత వహిస్తాడు. 41వ అధ్యాయంలో ఈ సత్యము యొక్క జాడను కనుగొనుచు, పాత నిబంధనలో దేవునికి ఇశ్రాయేలు ఎలా సొంతమైయుండెనో, అలాగే క్రొత్త నిబంధనలో క్రైస్తవులు దేవునికి సొంతమై యున్నారని జ్ఞాపకముంచుకొనుము. దేవుడు తానేర్పరచుకొన్నవారికి ఆయనేం చేస్తాడు?

*ఆయన వారిని బలపరచును.* "భయపడకుము, నేను నీకు తోడైయున్నాను; దిగులుపడకుము, ఏలయనగా నేను నీ దేవుడనై యున్నాను. నేను నిన్ను బలపరతును, నిశ్చయముగా నీకు సహాయము చేయుదును. నిశ్చయముగా నీతియను నా దక్షిణహస్తముతో నిన్ను ఆదుకొందును" అని దేవుడైన యెహోవా సెలవిచ్చుచున్నట్లు యెషయా చిత్రీకరించాడు (10 వచనం). ఒకనాడు ఇశ్రాయేలు విషయములో సత్యమైనది, ఆయన తన నిబంధనను నిభాయించుటకును ఆయన సంకల్పములను సాధించుటకును దైవికమైన సత్తువను మరియు శక్తిని సమకూర్చుచు ఇప్పుడు దేవుని సన్నిధి ప్రతి క్రైస్తవునితో కూడ ఉన్నది.

*ఆయన వారిని కాపాడును.* "నీమీద కోపపడినవారందరు సిగ్గుపడి విస్మయమొందెదరు. నీతో వాదించువారు మాయమై నశించిపోవుదురు నీతో కలహించువారిని నీవు వెదకుదువు గాని వారిని కనుగొనలేకపోవుదువు నీతో యుద్ధము చేయువారు మాయమై పోవుదురు అభావులగుదురు" (11, 12 వచనాలు). దేవుని ప్రజలు ఆయన యొక్క దక్షిణ హస్తముతో ఎత్తిపట్టుకొనబడుచున్నారు గనుక వారికి భయములేదు. తానేర్పరచుకొనినవారు "పర్వతములను నూర్చునట్లును వాటిని పొడిచేయునట్లును, కొండలను పొట్టువలె చేయునట్లును" (15బి వచనం) దేవుడు వారిని "కక్కులు పెట్టబడి పదునుగల క్రొత్తదైన నురిపిడి మ్రానుగా" చేయును (15ఎ వచనం).

*ఆయన వారికి సమస్తమును సమకూర్చును.* బాధితులును దీనదరిద్రులును నీళ్ళ కొరకు వెదకుచున్నను నీళ్ళు దొరకక వారి నాలుకలు దప్పిచేత ఎండిపోవుచుండునప్పుడు, దేవుడు తానే వారి అవసరమును తీర్చును (17 వచనం). దేవుడు తన ప్రజలను వారి అవసరములో విసర్జించడు. అలంకారిక భాషలో చెప్పుకొంటే, ఆయన "చెట్లులేని మెట్టలమీద నదులను పారజేయును, లోయల మధ్యను ఊటలను ఉబుకజేయును, అరణ్యమును నీటిమడుగుగాను ఎండిన నేలను నీటి బుగ్గలుగాను చేయును" (18 వచనం). దేవుడు ఎడారులలో నవనవలాడెడి పచ్చని చెట్లను మొలిపించును. దీనంతటిని తిలకించు ప్రతివాడును, "దేవుడే దీనిని చేశాడు!" అని ఆనందాశ్చర్యములతో పలుకును.

*ఆయన తన మహిమను వారితో పంచుకొనును.* "నీవు యెహోవానుబట్టి సంతోషించుదువు, ఇశ్రాయేలు పరిశుద్ధదేవునిబట్టి అతిశయపడుదువు" అని యెషయా చెప్పుచున్నాడు (16బి వచనం). ఆయన బలముతోను, సమకూర్పులతోను, కాపుదలతోను నిలిచియుండి, దేవుడేర్పరచుకొనినవారు ఆయనలో జీవించుచున్నట్లు కనుగొనబడుదురు. వారేమైయున్నారో, అదంతా ఆయన మూలముననే అయియున్నారని వారెరుగుదురు. ఈ విధంగా వారు దేవునికి కృతజ్ఞతా వందనములు చెల్లించుచు ఆయనలో అతిశయించుచుందురు. ఆయన ప్రజలు ఆయన శక్తిలో పాలుపంపులు పొందుకొనుటయేగాక, వారు ఆయన శీలమును సహితము అబ్బజేసుకొందురు.

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ "తూర్పు నుండి ఒకడు" ❖❖❖
### (41:1-4)

41వ అధ్యాయం తీరప్రాంతములకును ధూళికిని సంబంధించిన ప్రతికృతులలో చాలా చక్కని పదజాలమును ఉపయోగించుచున్నది. కొన్ని అనువాదములలో ఒకటవ వచనములో "ద్వీపములు" అని వ్రాయబడియున్నది. (అయితే హెబ్రీ భాషలో గల పదమునకు "తీరప్రాంతములు" అనియు "ద్వీపములు" అనియు అర్థములున్నవి.) మారుమూలల్లో ఉన్న స్థలములు ఆయన మాటలు ఆలకించుననునది దేవుని సందేశమై యుండినది.

పారసీక దేశము బబులోనుకు తూర్పున ఉన్నది, గనుక అది కోరెషును సూచించుచుండినదని నేననుకొనుచున్నాను. దేవుని ప్రజలు వారి స్వస్థలమునకు వెళ్లుటకు అనుమతించబడునట్లు ఆయన ఈశాన్య దిశనుండి కోరెషును రేపుచున్నాడు. యెషయా యొక్క తరువాతి ప్రవచనములో కోరెషు పేరుపెట్టి పిలువబడుచున్నాడు. జనములను విడిపించుటకును రాజులను అణచుటకును "తూర్పు నుండి ఒకడు" రేపబడుచున్నాడు (2 వచనం).

"యెహోవానగు నేనే, మొదటివాడను, మరియు కడవరివారితోను ఉండువాడను" అని దేవుడు సెలవిచ్చుచున్నాడు (4 వచనం). కథ చెప్పడం మొదలుపెట్టబడక మునుపే ఆయన దాని ముగింపును కూడ చెప్పగలడు.

## ❖❖❖ ఏక దైవారాధన సిద్ధాంతము దానికి విరుద్ధంగా ఇష్టదేవతారాధన సిద్ధాంతము ❖❖❖ (41:5-7)

ఇక్కడ "దేవుడు"కు వాడబడిన పదము "యాహ్వే" అని సూచించుటకు 4వ వచనములోని "యెహోవా" అను మాట పెద్ద అక్షరములతో (ఆంగ్లములో) వ్రాయబడి యున్నది. ఏక దైవారాధన సిద్ధాంతమునకు అదనపు బలమునిచ్చుట యెషయా గ్రంథంలోని ఈ విభాగములో గల ఒక విశిష్టమైన లక్షణమైయున్నది. "ఇష్టదేవతారాధన సిద్ధాంతము" అనగా, ప్రతి దేశము దాని దాని ఇష్టదైవము కలిగియుండుట అని అర్థము: ఒక దేశమునకు మొలుకు, మరొక దేశమునకు బయలు. మనకు యాహ్వే. ఆమోసు దినములలో నుండిన ప్రజలలో అనేకులు ఈ యిష్టదేవతారాధన సిద్ధాంతము అభిప్రాయములో నమ్మకముంచారు. ఈ దృక్పథమును ఆమోసు ఖండించాడు. కానీ ఈ విషయమై యెషయా భయపడక మాట లాడినంత బలముగా ఆమోసు ఎన్నడూ మాటలాడలేదు. వాస్తవమునకు, ఒకే దేవుడున్నాడను అభిప్రాయమును గూర్చి ఏ ప్రవక్తయైనను ఎప్పుడైనను యెషయా మాటలాడినట్లు మాట లాడలేదు. విగ్రహమును తయారుచేయు వివరమును యెషయా 7వ వచనంలో వర్ణించుచు అదెంత హేతువిరుద్ధమైనదో రుజువుచేశాడు.

## ❖❖❖ దేవుని స్నేహితుడు ❖❖❖ (41:8, 9)

యెషయా గ్రంథంలో "సేవకుని పాటలు" లేక "శ్రమనొందు సేవకుని పాటలు" అని పిలువబడు పాటలు నాలుగు కలవు. "దాసుని" గూర్చిన ఈ అభిప్రాయము 41:8లో, "నా సేవకుడవైన ఇశ్రాయేలూ, నేనేర్పరచుకొనిన యాకోబూ, నా స్నేహితుడైన అబ్రాహాము సంతానమా" అని దేవుడు సంబోధించిన సందర్భములో కనబడుచున్నది. బైబిలులో ఒక్కడు మాత్రమే దేవుని స్నేహితుడని పిలువబడినాడు, ఆ ఒక్కడు అబ్రాహాము. అబ్రాహాము నీతిమంతుడని తీర్పు పొందెనని యాకోబు 2:21-23 చెప్పుచు, అతనిని "దేవుని స్నేహితుడు" అని పిలుచుచున్నది. అబ్రాహాము "దేవుని స్నేహితుడు" అని రెండుసార్లు పిలువబడిన పాత నిబంధనలో నుండి యాకోబు ఉల్లేఖించి చెప్పుచుండెను. ఈ ఉల్లేఖనములు యెషయా 41:8లోను 2 దినవృత్తాంతములు 20:7లోను కలవు.

## ❖❖❖ విమోచకుడు ❖❖❖ (41:13, 14)

"నీ విమోచకుడు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడే" అని యెషయా చెప్పుచున్నాడు (14బి వచనం). "విమోచకుడు" అను ఈ పదము హెబ్రీ భాషలో *go'el* అను పదమై యున్నది. అది విడిపించువాడైన సమీపబంధువును, మోషే ధర్మశాస్త్రములో గల ఒక భావమును తెలియజేయు పదమైయున్నది. ఎవరైనా ఒకరు మరణించినట్లయితే, వాని సమీప బంధువు మరణించినవాడు కలిగియుండిన సమస్తమును నిర్వహించు బాధ్యత చేపట్టవలసి యుండెను. రూతు మరియు బోయజు కథలో, విధవరాలైన రూతుకు సంతానము కలుగలేదు గనుక ఆమె

యొక్క సమీప బంధువు ఆమెను వివాహము చేసికొనవలసి యుండెను.

దీనికి అదనంగా, ఎవరైనా ఒకరు మరొకరిని ప్రమాదవశాత్తు చంపినట్లయితే, అప్పుడు మరణించినవాని సమీప బంధువు వాని విడిపించు సమీప బంధవు అని పిలువబడ్డాడు. ఈ విషయంలో, అతడు తన బంధువుని చంపిన వాని మీద పగతీర్చుకొనుట అతడు చేపట్టవలసిన కార్యభారమై యుండెను. గనుక చంపినవాడు, విడిపించు సమీప బంధువు నుండి తప్పించుకొని ఆశ్రయము పొందుట కొరకు ఒకానొక పట్టణమునకు వెళ్లును. అతడు యాజకుడు మరణించక మునుపే ఆశ్రయ పట్టణమును విడిచిపెట్టి వెళ్లినట్లయితే, వానిని చంపుటకు విడిపించు సమీప బంధువుకు హక్కు ఉండినది. మానవ మరణమునకు బాధ్యులైనవారెవరైనను విడిపించు సమీప బంధువు కొరకు కనిపెట్టుకొనియుంటూ వాని మిగతా జీవితమంతటిని గడుపును.

*Go'el* అను పదము ఒక ప్రాముఖ్యమైన పదమై యున్నది. "నా విమోచకుడు సజీవుడని నేనెరుగుదును" అని యోబు చెప్పుచున్నాడు (యోబు 19:25ఎ). మనము దేవునిని ఆరాధించునప్పుడు కొన్ని పర్యాయములు పాడుకొను ఒక పాట శీర్షిక అదే. యోబు యేసు గూర్చి చెప్పుచుండెనని నేననుకొనను. అలా కాదు కానీ అతని మరణము గూర్చిన పగ ఒకానొక దినాన తీర్చుకొనబడుననియు, అతని విడిపించువాడు ఈ లోకమునకు వచ్చి యోబు మరణము విషయములో జరిగిన అన్యాయము గూర్చి తగు శ్రద్ధ వహించుననియు యోబు ఎదురుచూచుచుండెనని నేననుకొంటాను.

"ఔను నిజమే, బబులోను నిన్ను నాశము చేసినది, కానీ నేను నిన్ను విడిపించు నీ సమీప బంధువునై యున్నాను. నేను నీ నష్టమునకు తగినట్లు పగతీర్చుకొందును" అని దేవుడైన యెహోవా యూదాకు సెలవిచ్చియున్నాడు. "... భయపడకుడి, నేను నీకు సహాయము చేయుచున్నాను" అని ఆయన సెలవిచ్చియున్నాడు (14 వచనం).

## ❖❖❖ విగ్రహములకు దేవుని సవాలు ❖❖❖
## (41:21-24)

"వ్యాజ్యెమాడుడి"; "మీ రుజువు చూపించుడి" అని దేవుడు పలికినప్పుడు ఆయన నేరుగా విగ్రహములతో మాటలాడియుండవచ్చును (21 వచనం). దేవుడు విగ్రహములకు సవాలు విసరుచుండెను. అవి నిజముగా వేల్పులైయున్నట్లయితే, అవి రాబోవువాటిని ముందుగా చెప్పగలవని ఆయన చెప్పుచుండెను. భవిష్యత్తును ఆయన ముందుగానే తెలియజెప్పగలడనియు, సంభవింపనై యుండినదేమిటో దానిని ఆయన సరిగ్గా ప్రకటించగలడనియు వాటికి సెలవిచ్చాడు. జరుగబోవు వాటిని అవి ముందుగా తెలియజెప్పగలిగినట్లయితే, అప్పుడు వాటిని వేల్పులుగా ఎంచుటకు అవి తగునో లేదో యని యోచించవచ్చునని చెప్పాడు. ఏదిఏమైనా, అవి ఆ పని చేయలేకపోయాయి. ఏలయనగా కీడునుగాని ఎంచుకొనవచ్చునని కూడ వాటికి సెలవిచ్చాడు. అవి వాలుకొయ్యలపై ఊరకనే కూర్చుండుటకు బదులుగా ఏదో ఒకటి చేయవలెనని ఆయన వాటికి చెప్పాడు. దేవుడు, ఏకదైవారాధన సిద్ధాంతమునకు పిలుపునిచ్చాడు. ఆయనే దేవుడైయున్నాడు, వేరొక దేవుడు లేదు. చేయుటకైనను ఇతరులు ఆలోచింపలేని కార్యములను ఆయన చేయగలడు.